మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

బుధవారం 19 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# నక్ష 'తో వివాదాలకు చెక్

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**
**- జడ్చర్ల లో' పైలట్ ప్రాజెక్టు ప్రారంభం**



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** పట్టణాల్లో రెవెన్యూ రికార్డులను ఆధునీకరించి పక్కాగా నిర్వహించేందుకు, ఇండ్లు, స్థలాల వివాదాలకు చెక్ పెట్టేందుకు నక్ష కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం జడ్చర్ల పట్టణం లో బి.అర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ లో నేషనల్ జియో స్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్ (నక్ష)' కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మాడర్నైజేషన్ ప్రోగ్రాం (డిఐఎల్ఆర్ఎంపీ)లో భాగంగా 'నేషనల్ జియో స్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్ (నక్ష)' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సర్వే ఆఫ్ ఇండియా, రాష్ట్ర రెవెన్యూ,పురపాలక శాఖల ద్వారా ఈ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా రెండు లక్షల వరకు జనాభా ఉన్న 152 మున్సిపాలిటీల్లో పైలట్ ప్రాజెక్టు గా మంగళవారం ప్రారంభం చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కొడంగల్,జడ్చర్ల పట్టణాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పట్టణాల్లో ఏడాదిపాటు పైలట్ ప్రాజెక్టును అమలు చేసిన తర్వాత వచ్చే ఫలితాల ఆధారంగా మార్పు, చేర్పులు చేస్తామన్నారు. ఆనంతరం దశల వారీగా మిగతా పట్టణాల్లో అమలు చేయనున్నట్లు తెలిపారు. లైడార్ సర్వే మాదిరిగా ఇది ఉంటుందని, పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలో ఎంపిక చేసిన మున్సిపాలిటీల్లో ఏడాదిపాటు పూర్తి స్థాయిలో ఈ సర్వే నిర్వహిస్తారని తెలిపారు. మున్సిపాలిటిలోని ప్రతి ఇంటిని, ఖాళీ స్థలాలను, నీటి వనరులు ఏరియల్ సర్వే, క్షేత్ర సర్వే నిర్వహిస్తామని అన్నారు. త్రీడి కెమెరాలతో మ్యాపింగ్ చేస్తారని, ఇందుకోసం మూడు రకాల కెమెరాలను ఉపయోగిస్తారని వెల్లడించారు. సర్వే చేసిన తర్వాత అభ్యంతరాలు స్వీకరించి నక్ష వెబ్ సైట్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. పట్టణం నలుదిశలా విస్తరిస్తున్న నేపథ్యంలో గృహ నిర్మాణం, రవాణా, మౌలిక వసతుల, భూ రికార్డులు నవీకరణ, విపత్తుల నిర్వహణ పట్టణ ప్రణాళికల రూపకల్పనకు నక్ష ఉపయోగంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు నక్ష సర్వే కార్యక్రమంలో పాలు పంచుకొని సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ ఆస్తులపై గొడవలు ఎక్కువగా ఉంటాయని, నక్ష సర్వే తో వీటికి పరిష్కారం లభిస్తుందని అన్నారు.ఇంటి యజమాని పేరు, ఆస్తి పన్ను వివరాలు, ఆస్తి విస్తీర్ణం, సర్వే నంబర్, అనుమతి తీసుకున్న నంబర్, ప్లాన్, నల్లా కనెక్షన్.. అలా సమస్త వివరాలతో సర్వే పూర్తి చేయడం జరుగుతుందని,సర్వే పూర్తి అయిన తర్వాత కార్డు రూపం లో వివరాలు అందించడం జరుగుతుందని అన్నారు. పట్టణంలోని అణువణువు ఇకపై డిజిటల్ రూపంలో నిక్షిప్తం కానున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ ఈ సర్వే పూర్తయితే.. ఆస్తిపన్ను మదింపు పారదర్శకంగా జరుగుతుందని, స్థానిక సంస్థల ఆదాయాన్ని పెంచుకోవడానికి వీలవుతుందని వివరించారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితిని బట్టి అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, భవిష్యత్తులో జీఐఎస్ మాస్టర్ ప్లాన్ల రూపకల్పన సులభతరం అవుతుందని అన్నారు. కార్యక్రమం లో డిజిటల్ స్క్రీన్ ద్వారా నక్ష కార్యక్రమాన్ని అవగాహన కలిగించారు.మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో రైసెన్‌లో కేంద్ర గ్రామీణాభివృద్ధి,వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్,మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ లు పాల్గొన్న నక్ష ప్రారంభ కార్యక్రమాన్ని లైవ్ లో స్క్రీన్ ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్ప లత,వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక, డిటిసిపి అదనపు డైరెక్టర్ రమేష్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి.కిషన్ రావు,మున్సిపల్ కమిషనర్ లక్ష్మా రెడ్డి, తహసిల్దార్ నర్సింగ రావు,కౌన్సిలర్ లు పాల్గొన్నారు.






# వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా
## ముందస్తు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**



**నారాయణ. పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాబోవు వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం చౌరస్తా వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో తాగునీరు–స్వచ్ఛభారత్ మిషన్ ఉపాధి హామీ కూలీలు యాక్షన్ ప్లాన్ 2025 జల శక్తి అభియాన్ వనమహోత్సవ కార్యక్రమాలపై ఎంపీడీవో ఎంపీవో ఉపాధి హామీ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించి కూలీలకు వేసవిలో అండగా నిలవాలన్నారు. ఉపాధి హామీ పనుల యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. జిల్లాలో లేబర్ మొబిలైజేషన్ ను ఇంప్రూవ్ చేయాలన్నారు. నర్సరీల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆయా గ్రామాలలో నర్సరీల ఏర్పాట్లు చర్యలు తీసుకోవాలన్నారు. 11 సంవత్సరాల పాటు నర్సరీల నిర్వహణ జరుగుతున్నా.. చాలాచోట్ల ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆమె ప్రశ్నించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి ఎద్దడి లేకుండా అన్ని గ్రామాలలో ముందస్తు చర్యలు చేపట్టానన్నారు. మిషన్ భగీరథ ద్వారా నేటి సరఫరా సక్రమంగా జరగాలని ప్రతి గ్రామంలో క్లోరినేషన్ చేయాలని, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలని, బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచాలన్నారు. మోటార్లు మరమ్మత్తులు చేయించి నీటి సరఫరాకు ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో పర్యటించి నీటి సరఫరా లో ఆటంకం లేకుండా చూడాలన్నారు. ఎక్కడైనా లీకేజీలు ఉంటే మరమ్మతులు చేయించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ మొగులప్ప, డిపిఓ కృష్ణ, మిషన్ భగీరథ ఈ ఈ వెంకట్ రెడ్డి, రంగారావు, హౌసింగ్ పీడీ తదితరులు ఉన్నారు.

# ఏసీబీకి చిక్కిన మక్తల్
## సిఐ చంద్రశేఖర్ ఇద్దరు పోలీసులు




**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో సిఐ చంద్రశేఖర్ తో పాటు ఇద్దరు పోలీసులు అవినీతి నిరోధక శాఖ అధికారులకు 20వేల రూపాయలు లంచం తీసుకుంటూ మంగళవారం అడ్డంగా దొరికిపోయారు. వివరాల్లోకి వెళ్తే మహబూబ్ నగర్ కు చెందిన సంధ్యా వెంకట రాములు నారాయణపేట జిల్లా మక్తల్ లో శ్రీనిధి ఫైనాన్స్ సొసైటీని ఏర్పాటు చేశాడు . ఈయనపై పలు కేసులతోపాటు ఇటీవల కిడ్నాప్ కేసు నమోదు అయింది . ఈ కేసులో హైకోర్టు ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది . బెయిల్లో భాగంగా మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తో కలిసి హాజరుకావాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది . కోర్టుకు వెళ్లి వస్తున్న క్రమంలో మక్తల్ సీఐ చంద్రశేఖర్ తో పరిచయం ఏర్పడింది . ఆ సాన్నిహిత్యాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్న సంధ్యా వెంకట రాములు .. తనకు అనుకూలంగా చార్జి సీట్ దాఖలు చేయాలని కోరాడు. దీంతో పోలీస్ స్టేషన్ రైటర్ నరసింహ సంధ్య వెంకటరమణతో మాట్లాడితే నలభై వేల రూపాయలు లంచం ఇవ్వాలని అడగగా 20వేల రూపాయలు మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో సీఐ చంద్రశేఖర్ అదేశాలతో పోలీస్ స్టేషన్లోనే కానిస్టేబుల్ నరసింహ , శివ నిందితుడి నుంచి రూ .20 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రైడ్ చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు . వెంటనే ఇద్దరు కానిస్టేబుల్లను అదుపులోకి తీసుకున్నారు . సీఐ కోసమే లంచం తీసుకున్నామని రైటర్ ఏసీబీ అధికారులకు వాంగ్మూలం ఇవ్వడంతో చంద్రశేఖర్ పై అవినీతి నిరోధక శాఖ కేసు నమోదు చేసింది . బాధితుడి నుంచి తీసుకున్న రూ 20 వేల లంచం డబ్బులను రికవరీ చేసినట్టు ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

# భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ, భరోసా

**- జిల్లా కలెక్టర్ ,ఎస్పీ**






**నారాయణపేట జిల్లా ప్రతి నిధిమేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని గాయత్రి నగర్ కాలనిలో జిల్లాలోని బాధిత మహిళలు లేదా బాలికలకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు వారికీ పోలీస్ అండగా ఉంటుందనే మనోధైర్యం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ ను ప్రారంభించి సంవత్సరా కాలం పూర్తి అవుతున్న సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ తో కలిసి హాజరైయ్యారు భరోసా సెంటర్ పనితీరు గురించి వివరించి సంవత్సర కాలంలో భరోసా సెంటర్లో మొత్తం 71 కేసులు నమోదు కాగా ఫోక్సో గ్రేవ్–51, నాన్ గ్రేవ్–09, రేప్ కేసులు–11 నమోదు చేసి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కోసి భరోసా సెంటర్ టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి కేకును అందించారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలోని బాధిత మహిళలకు, అమ్మాయిలకు అండగా ఉంటూ వారికి నిరంతరం రక్షణ కల్పించాలని, బాధితులకు న్యాయపరమైన సూచనలు, కౌన్సిలింగ్ అందించి వీటితోపాటు భరోసా సెంటర్లు బాధితులకు నైపుణ్యాలను నేర్పించి వారికి సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడేలా చూడాలని భరోసా సెంటర్ టీం సభ్యులకు సూచించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలకు, బాలికలకు న్యాయం జరిగేలా చూడటం జరుగుతుంది అని భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందించడానికి మరియు ఆపదకు లోనైన వారికి పోలీస్ స్టేషన్లకు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయన్నారు. హింస మరియు లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలు మరల ఇటువంటి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సెంటర్ యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళాలకు లేదా బాలికలకు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు అండగా ఉంటూ వారి మానసిక పరిస్థితి గురించి తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ మరియు భరోసా సెంటర్ల గురించి అందరికీ అవగాహన కల్పిస్తున్న ఉండాలని భరోసా సెంటర్ సిబ్బందిని ఎస్పి గారు అభినందించారు.ఈ కార్యక్రమంలో భరోసా డీఎస్పీ ఎన్ లింగయ్య, సిఐ లు శివ శంకర్, రామ్ లాల్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, డిపి ఆర్ ఓరషీద్, భరోసా సెంటర్ ఇంచార్జ్ ఎస్ఐ సునిత, కోఆర్డినేటర్ ప్రమీల, దేవి, తిరుపతయ్య, చైల్డ్ లైన్ నరసింహులు, సఖి సెంటర్ నుండి రమాదేవి, కవిత సిడబ్ల్యూసి నుండి కమల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని కున్సిలోని రైతు వేదికలో కందూరు రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి, వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వేంద్రియనం నాయనం ప్రధానమన్ని కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు సరైన చికిత్సలు చేయించుకోవాలన్నారు. అనుభవజ్ఞులైన డాక్టర్ల అందుబాటులో ఉన్నారని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కందూర్ రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి వారు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడం పట్ల వారిని అభినందించారు. సుమారు 200 మందికి పైగా క్యాంపులో పాల్గొన్నగా 50 మందికి పైగా కంటి ఆపరేషన్లు కోసం మహబూబ్నగర్ కందూర్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ తీసుకెళ్లిన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజప్ప గౌడ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, సీనియర్ నాయకులు పల్లె సురేష్, లక్ష్మారెడ్డి ,సురేష్ కుమార్ గుప్త ,గణేష్ కుమార్, ఆనంద్ గౌడ్, శ్రీహరి అన్న సేవా సమితి సభ్యులు, రవికుమార్, నూరుద్దిన్ ,అసాముద్దీన్, నరసింహ మండల నాయకులు నాగేందర్ ,విజయ్ గౌడ ,అంజప్ప, నాగప్ప, నాగరాజు ,కృష్ణమూర్తి, హనుమంతు ,సుదర్శన్ ,శంకర్ గౌడ ,శ్రీనివాసులు, కంటి వైద్య సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆలూర్ జడ్పిహెచ్ఎస్ లో అలరించిన స్వయం పాలన



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మండల పరిధిలోని ఆలూరు జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవం ఎంతగానో అలరించింది. విద్యార్థులు , ఉపాధ్యాయులుగా చాలా ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొని పాఠాలు బోధించారు. సంతోషంగా ఉందన్నారు. ప్రధానోపాధ్యాయురాలుగా రక్షిత, విద్యామంత్రి గా వెన్నెల, ఆర్జెడి గా రామానంద్, కలెక్టర్ గా గౌతమి, డిఇఓ గా అవంతి" ఎంఈఓ గా "మౌనిక కొందరు ఉపాధ్యాయురాలుగా , పి డి, అటెండర్లు గా తమ బాధ్యతలను చక్కగా నిర్వర్తించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో జి హెచ్ ఎం యుగంధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులైన విద్యార్థులలో మనోధైర్యం పెంపొందిందని, తమ జీవితాల్లో ఉన్నతమైన స్థానంలో ఉండాలని, దేశానికి సేవ చేయడానికి ముందుకు రావాలని, క్రమశిక్షణ తో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా తెలుగు - దీపిక, హిందీ - శ్రవణ్, ఆంగ్లం - గౌతమి, గణితం - రామ్ చరణ్, సామాన్య - కావ్య, జీవశాస్త్రం - మనోజ్ కుమార్, క్రాఫ్ట్ - స్పందన, పి డి గా రాకేష్, ప్రథమ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అహ్మద్ షరీఫ్, హరిహరన్, అబ్దుల్ అలీమ్, సోమ్లు, సంధ్య, సుధాకర్ రెడ్డి, హైమావతి, మంజుల, నిర్మల పాల్గొన్నారు.

## విద్యా నిధి కి ఒకరోజు వేతనం అందజేసిన అధ్యాపకులు



**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ విద్యా నిధి కి మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, అధ్యాపకులు సిబ్బంది తో కలిపి మొత్తం 26 మంది తమ ఒకరోజు వేతనం 57 వేల రూపాయల చెక్కును మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ కు మంగళవారం కలెక్టర్ కార్యాలయం లో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా విద్యా నిధి కి ఒకరోజు తమ వేతనాన్ని ఇచ్చిన ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్ , కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకము బలవంతపు భూసర్వే ఆపాలి



**మక్తల్ మేజర్ న్యూస్ :** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకము భూ సర్వే పనులు బలవంతం చేయకుండా ఆపాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్, మండల అధ్యక్షులు మైపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు, అన్నారు. పట్టణ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కొడంగల్ ఎత్తిపోతల పథకం విషయంలో ఈ ప్రభుత్వము అవలంబిస్తున్నటువంటి విధానాలను మక్తల్ ప్రాంత రైతులకు ప్రజలకు తెలియజేయాలి అని ముఖ్యంగా ప్రాజెక్టుల నిర్మాణం అంటేనే అది బిఆర్ఎస్ ప్రాజెక్టుల నిర్మాణం చేసి ఆ ప్రాజెక్టు కింద ఉన్నటువంటి రైతుల కళ్ళల్లో వారి ముఖంలో ఆనందం చూడాలని కెసిఆర్ లక్ష్యం అని ముఖ్యంగా సర్వే విషయంలో రైతులకు ఈ ప్రభుత్వం అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది రైతులకు కూడా వ్యవసాయానికి ఉపయోగపడే భూముల మీదనే ఆధారపడి బ్రతుకుతున్నటువంటి రైతుల కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా , సర్వే చేయడం ఎంత దుర్మార్గమని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. అండర్గ్రౌన్ కెనాల్ పైపుల ద్వారా కాకుండా ఓపెన్ కెనాల్ ద్వారా కాలువలు తవ్వితే చుట్టుపక్కల రైతులు వ్యవసాయానికి నీరు పారించుకునే అవకాశాలు ఎక్కువ ఉంటాయన్నారు. ఈ బలవంతపు సర్వేను ఆపకపోతే ఆయా గ్రామాల రైతులతో కలిసి ధర్నాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు అన్వర్ హుస్సేన్, జగ్గలి రాములు, ఎరుకల మొగులప్ప, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుదర్శన్ గౌడ్, చందాపూర్ అశోక్ గౌడ్, శ్రావణ్ కుమార్, గుంటి రఘు, జుట్ల సాగర్ తదితరులు ఉన్నారు.

# నగరాభివృద్ధిలో "మీ మార్క్ " చూపించండి..!!

- నగరంలో మంచినీటి సమస్య రాకుండా చూడాలి...
- చుట్టూ పక్కల నుండి వచ్చే వారికి మూత్రశాలలు ఏర్పాటు చేయండి...
- పార్కులు వీధి దీపాల మరమత్తులు చేపట్టాలి...
- నారాయణపేట్ - సోనేక దేట్ అని అనాడు నవాబ్ పెట్టింది పేరు..
- పలు సమస్యలపై మున్సిపల్ కమీషనర్ కి వినతి.. శివన్న సైన్యం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** నూతనంగా పేట మున్సిపాలిటీ కమిషనర్ గా విధులు నిర్వహించేందుకు వచ్చిన భోగేశ్వరును శివన్న సైన్యం పరిచయం చేసుకుంటూ స్వాగతిస్తూనే నగరంలోని సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకొని వెళ్లారు. ఎవరి ఒత్తిడి లేకుండా అధికార పాలనలో.. మీ మార్క్ చూపించాలని కోరుకుంటూ వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఇట్టి సందర్భంగా పేట గత గణచరిత్రను పరిచయం చేస్తూ హైదరాబాద్ మున్సిపాలిటీ తర్వాత.. ఏర్పడ్డ మొట్టమొదటి మున్సిపాలిటీగా నవాబ్ పాలనలోనే ఆర్థిక, సామాజిక, రాజకీయ, ధార్మిక మరియు వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో సత్తా చాటి ,మన నగరం పట్టు వస్త్రాలకు, మేలిమి అని ఆనాటి నవాబు నారాయణపేట అభివృద్ధి, ఐశ్వర్యాన్ని చూసి, నారాయణపేట్ - సోనేక దేట్ (నారాయణపేట - బంగారపు తోట) అర్థంవచ్చేలా... అభివర్ణించడం జరిగిందని, శివన్న సైన్యం తెలపడం జరిగింది. గత చరిత్రపుటలు తిరగవేసుకుంటూ 1930 లోనే మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, లాంటి ప్రాంతాలతో వ్యాపార సంబంధాలు ఉండేవని అందులకే వివిధ ఐదు భాషలకు కేంద్రమై తెలుగు, కన్నడ, మరాఠీ, హిందీ %d% ఉర్దూ మీడియాలతో ఉన్న పాఠశాల లతో నిలిచిందని తెలపడం జరిగింది. నగర రోడ్డు విస్తరణ జరిగిన ఆ జాగాలను సెట్ బ్యాక్ జాగలను వ్యాపారస్తులు కబ్జాకు గురి చేసుకుంటూ వాహనదారులకు పాదాచారులకు ఇబ్బంది పెట్టడాన్ని అరికట్టాలని కొరారు. సైన్స్ పార్క్ చిల్డ్రన్స్ పార్క్ వివేకానంద పార్క్, బీసీ కాలనీ పార్క్ లలో మరుగుదొడ్లు మరుగునపడే విధంగా ఉన్నాయని పిల్లలు ఆడుకునే పరికరాలు పనికిరాకుండా పోయాయి విద్యుత్ లైట్లు వెలగడం లేదు పార్కులు మొత్తం బోసిపోయి కనబడుతూన్నాయి వాటి నిర్వహణ సమయ వేళలు పాటించేల చూడాలని స్మశాన వాటికలో సౌకర్యార్థం కోసం మొట్ట మొదట మొదలెట్టి, సంస్కరించిన కుంభం శివకుమార్ రెడ్డి తదుపరి పురపాలక శాఖ లక్షల నిధులు వెచ్చించిన గాలికి వదిలేసి లోపం స్పష్టంగా కనబడేలా పశువులు, మేకలు వచ్చిన.. పట్టించుకునే నాథుడేలేక పోయారని పచ్చ గడ్డి, పూల మొక్కలకు నీటిని పట్టడం లేదంటూ వాపోతూ వెంటనే చర్యలు చేపట్టాలని పేటకు చుట్టుపక్క ప్రాంతాల నుంచి వస్తున్న జనాలకు ముఖ్యంగా మహిళ లు పడుతున్న పాట్లు వర్ణనాతీతమని సిగ్గు మానం, వదిలి మూత్రశాలలు లేక జనసంచారంలో ఒకరినికొకరు దాపునిలిచి విసర్జించడం అవమానంగా ఉంది వెంటనే పాత బస్టాండ్ చిన్నపిల్లల ఆస్పత్రి ప్రక్కన నిర్మాణం చేపట్ట సరాఫ్ బజార్ నందు నిర్మానం చేసిన మూత్రశాలను వెంటనే అందుబాటులోకి తేవాలని. వార్డ్ నెంబర్ 13 నందు వెంకటేశ్వర టెంపుల్ దగ్గర ఉన్న గుట్ట ప్రాంతానికి నీట సమస్య తీర్చేందుకు వేసిన బోర్వెల్ కు వెంటనే మోటర్ బిగించి పైప్ లైన్ ఏర్పాటు చేయాలని వార్డ్ ఆఫీసర్లకు ఉన్న విధులు సిటిజన్ చార్ట్ వార్డు ప్రజలకు తెలిసేలా ఉంచాలని టి ఏం సీ ఆర్ పీ ఏం ల ద్వారా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాల పై మహిళా క్యాంటీన్లు, సోలార్ ప్రాజెక్టులు, పెట్రోల్ బంకులు, ప్రైవేటు బస్సుల నిర్వణల పై అవగాహన కల్పించాలని కోరారు. మహిళా పొదుపు సంఘాల సభ్యులను ప్రోత్సహిస్తూ తమ కాళ్ళ మీద తాము నిలబడేలా ఆర్థికంగా ప్రోత్సకాలందిస్తూ బ్యాంకుల ద్వారా అందించిన మొత్తం రుణాలు సకాలంలో కట్టలేక, ఇబ్బందు పడుతున్న మహిళా సంఘాల కు వన్ టైం సెటిల్మెంట్ ద్వారా 75 శాతం (రిబేట్)చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వార్డుల వారిగా సంఘాలను గుర్తించి, అర్హుల జాబితా (బ్యాంకులవారీగా) తయారుచేసి, లబ్ది చేకూర్చేలా ఏం సీ ఆర్ పి లకు కృషిచేయాల్సిందిగా కోరనైనది. మార్చి నెలలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగే విధంగా మహిళా శాసన సభ్యురాలు పర్ణిక రెడ్డి తో మహిళా సంఘం అభ్యున్నతికి పనిచేసిన75 శాతం రిబేట్ చేయించిన ఆర్పీలను, గ్రూప్ లీడర్లను ప్రోత్సాహకాలు అందించే మున్సిపాలిటీ పరంగా చేపట్టాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో శివన్న సైన్యం సభ్యులు కురువ మనోజ్, బండి ఆనంద్, జరంగు రాము, కార్తీక్, అభిలాష్, హర్షవర్ధన్ రెడ్డి, మసి పవన్, హస్ను దిన్, ఇతరతులు పాల్గొన్నారు.

# ఘనంగా శివ పార్వతుల కల్యాణ మహోత్సవం





**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చాకల్ వాని పల్లి గ్రామంలో శివ పార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది.శ్రీ శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్రేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు శివకుమార్ స్వామి ఆధ్వర్యంలో ఐదుగురు అర్చకస్వాములతో పాటు వివిధ గ్రామాల నుండి భక్తులు,శివస్వాములు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా మొదట స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు.స్వామి వారి కల్యాణ మహోత్సవంలో భాగంగా స్వామివారి కి దంపతులచే కల్యాణం జరిపించారు. అనంతరం స్వామివారికి బంగారు ఆభరణాలు ధరించి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.గ్రామంలో ఓం నమః శివాయ అనే పంచాక్షరి మంత్రాన్ని పఠిస్తూ శివనామ స్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా అర్చకులు శివకుమార్ స్వామి మాట్లాడుతూ ఆది దంపతులు శివపార్వతులు అని కాబట్టి గ్రామంలో ఎవరైనా శివాలయ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని ,గ్రామ పెద్దలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సురేఖ వీరారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ గజ్జి వెంకటప్ప ,వై వెంకటేష్ గురుస్వామి,నారాయణ స్వామి,ఈ అంజి స్వామి,ఎస్ అంజి స్వామి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ ల కోసం ఈ నెల 19వ తేదీ నుండి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి...

- జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ల కొరకై ఫిబ్రవరి 19వ తేదీ నుంచి స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ నేడొక ప్రకటనలో తెలిపారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా వ్యాపారం చేస్తున్నవారు, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాల్సిన వారి కోసం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 19వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు రూట్ల వారీగా ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని చెప్పారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మున్సిపాలిటీ సిబ్బంది దుకాణాల వద్దకు వచ్చినప్పుడు వ్యాపారులు సహకరించి ట్రేడ్ లైసెన్స్ సేవలను పొందవచ్చని అదనపు కలెక్టర్ తెలిపారు.

## నారాయణపేట జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులుగా అంజయ్య..



**కోస్గి మేజర్ న్యూస్:** భారతీయ జనర్వ పార్టీ నారాయణపేట జిల్లా కౌన్సిల్ సభ్యులుగా వార్ల అంజయ్య ను నియమించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు పాలెం ప్రశాంత్ తెలిపారు. మంగళవారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ప్రతాప్ రెడ్డి చేతులమీదుగా అంజయ్య ను సన్మానించారు. ఈసందర్బంగా వార్ల అంజయ్య మాట్లాడుతూ మండలంలో బీజేపీ పార్టీ ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా తన ఎంపికకు సహకరించిన మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ కు, బీజేపీ పార్టీ జిల్లా నాయకులకు,మండల పార్టీ నాయకులకు కృత్ఞతలు తెలిపారు.

### కష్టపడితే ఉజ్వల భవిష్యత్తు మీదే... కరస్పాండెంట్ చంద్రకాంత్ గౌడ్

### విద్యార్థులు చక్కగా చదువుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలి

### శ్రీ మణికంఠ జూనియర్ కళాశాల వీడ్కోలు సమావేశం




**మరికల్ మేజర్ న్యూస్:** చదువును నిర్లక్ష్యం చేయకుండా కష్టపడి కాకుండా చదువును ఇష్టపడి చదివి విద్యార్థులు తమ తమ భవిష్యత్ ను బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలని మరికల్ మణికంఠ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ చంద్రకాంత్ గౌడ్ అన్నారు. మంగళవారం జిన్నారం రోడ్డుకు ఉన్న సూర్యచంద్ర ఫంక్షన్ హాల్ లో కళాశాలలో చదువుతున్న సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చంద్రకాంత్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తు నిర్మించుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. కళాశాల స్థాయి నుండే భవిష్యత్తులో ఏ రంగంలో వారు రాణించడానికి అయినా ఇంటర్మీడియట్ పునాదిగా ఉంటుందని అన్నారు. పట్టుదల క్రమశిక్షణతో చదివితే భవిష్యత్తులో తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. మంచిగా చదువుకొని పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకొని తమ తల్లిదండ్రులకు, కళాశాలకు పేరు ప్రతిష్టతలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మరికల్ ఎస్సై రాము, కళాశాల డైరెక్టర్ టీఎల్.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ ముస్తక్ అన్సారి (తక్కి) అధ్యాపకులు ఆంజనేయులు, రవి కుమార్, సిద్దు, శ్రీకాంత్ రెడ్డి, రఘు, మంజుల, శోభారాణి, స్వప్న, అనిత, బి.అనిత, యువక మండలి అధ్యక్షులు నెల్లికొండి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ సవరణ బిల్లు-2025 కు వ్యతిరేకంగా నిరసన..




**కోస్గి మేజర్ న్యూస్:** అడ్వాకేట్స్ సవరణ బిల్లుకు నిరసనగా కోస్గి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధుల బహిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం కోస్గి మున్సీఫ్ కోర్టు లో న్యాయవాదులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈసందర్బంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గందే ఓం ప్రకాష్ మాట్లాడుతూ ఢిల్లీలోని అన్ని జిల్లా కోర్టుల బార్ అసోసియేషన్ల కో-ఆర్డినేషన్ కమిటీ తీసుకున్న నిర్ణయం ప్రకారం, గౌరవానికి పూర్తిగా విరుద్ధం, కానీ ప్రకృతిలో కూడా క్రూరమైనదిగా సవరణ బిల్లు-2025 ఉన్నందున నిరసనగా కొస్గి అసోసియేషన్ ఏకగ్రీవంగా ఈ రోజు విధులు బహిష్కరించినట్లు తెలిపారు. అడ్వకేట్ సవరణ బిల్లు-2025 కు వ్యతిరేకంగా నిరసన ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శకనప్ప , న్యాయవాదులు ప్రభాకర్, కరుణాకర్ రెడ్డి,సంతోష్, రాజు రెడ్డి,బీమేష్,ఫర్వీన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ఎలాంటి తాగునీటి సమస్యలు ఏర్పడకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలి...

**- కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో సిఎస్ శాంతి కుమారి**





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో అన్ని గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా అన్ని పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో తాగునీరు, నిరంతర విద్యుత్ సహా వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తుగా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయా జిల్లాల్లో ఉన్న నీటి వనరులను వేసవికి సిద్ధం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, అంతరాయం లేకుండా విద్యుత్ అందించేందుకు కూడా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. రబీ సీజన్ ను దృష్టిలో పెట్టుకొని రైతులకు కావలసిన యూరియా అందుబాటులో ఉందో లేదో చెక్ చేసుకోవాలని చెప్పారు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రజా పాలన గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను డేటా ఎంట్రీ పూర్తి చేయాలని చెప్పారు. ఇక ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో రెగ్యులర్గా విజిట్ చేయాలని, విద్యార్థులకు ఆహారంలో గాని, ఇంకా ఇతర ఏవైనా సమస్యలు ఉంటే వాటిని ఎప్పటికప్పుడు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాలు మున్సిపాలిటీలలో నీటి వనరులను అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. బోర్ వెల్ మరమ్మతులు, మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు తాగునీటిని సరఫరా చేయడంలో ఎలాంటి ఇబ్బందులు తలెతకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ సమస్యలపై ప్రజలకు అందుబాటులో 1912 హెల్ప్ లైన్ : జిల్లాలో విద్యుత్ సరఫరా లో ఆటంకం లేకుండా నిరంతర విద్యుత్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని, విద్యుత్ సరఫరాకు సంబంధించి ఎప్పటికప్పుడు ప్రతిరోజూ నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఎవరైనా విద్యుత్ సమస్యలు ఎదుర్కొంటే 1912 హెల్ప్ లైన్ కు కాల్ చేసి తమ సమస్యలు తెలుపగలరని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రైతులకు సరిపడు యూరియా బస్తాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారికి సూచించారు. సమావేశంలో జెడ్పి సీఈవో యాదయ్య, మిషన్ భగీరథ ఈ ఈ మెగా రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ రాజశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, నీటిపారుదల శాఖ ఎస్ ఈ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంటే, ఉదిత్ రాజ్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలి.

**- వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మిద్దె మహేష్**



**రేవల్లి మేజర్ న్యూస్ :** బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతిపై కాంగ్రెస్ పార్టీ నేత ఉదిత్ రాజ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని బహుజన్ సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మిద్దె మహేష్ మంగళవారం మండల కేంద్రం రేవల్లి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ సోమవారం మీడియా సాక్షిగా, మహాభారతాన్ని ప్రస్తావిస్తూ శ్రీకృష్ణుడు మాయావతిని చంపమని ఆదేశించాడని కాంగ్రెస్ పార్టీ లోకసభ ఎంపీ ఉదిత్ రాజ్ చేసిన వ్యాఖ్యలు, సామాజిక విభజనకు దారి తీసేలా ఉన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఒక జాతీయ పార్టీ నేతగా ఉన్న వ్యక్తి సామాజిక న్యాయాన్ని విస్మరించి, బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలైన మహిళ పట్ల అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం మానవీయ విలువలకు, రాజకీయ నీతులకు విరుద్ధమని అన్నారు. ఇది కేవలం మాయావతిగారిపై వ్యక్తిగత దూషణ మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థకు, సామాజిక సమానత్వానికి ముప్పు కలిగించే ప్రకటనగా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ నిజంగా సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంటే, ఇలాంటి వ్యాఖ్యలను ఊహించరాని నేరంగా పరిగణించి, పార్టీ హైకమాండ్ తక్షణమే స్పందించి ఉదిత్ రాజ్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, ఆయన పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో నిజమైన సమానత్వం ఉంటే, పార్టీ సభ్యుల నుంచి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు రావడాన్ని ఆమోదించకూడదని, ఈ వివాదాస్పద వ్యాఖ్యలకు బాధ్యుడైన ఉదిత్ రాజ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని మిద్దె మహేష్ స్పష్టం చేశారు. మహేష్ తో పాటు బీఎస్పీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ భవిష్యత్తుకు.. భరోసా మాది...



**- కార్పొరేట్ కు దీటుగా విద్యాబోధన చేస్తాం...**

**- పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి...**

**- పొలిటికల్ సైన్స్ లెక్చరర్ సి కృష్ణయ్య...**

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** భవిష్యత్తు మీది ఆ భవిష్యత్తుకు... భరోసా మాది అంటూ పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం పదవ తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు అధ్యాపకులు. కస్తూరిబా గాంధీ విద్యాలయం పెబ్బేరు పాఠశాలకు వెళ్లి, అక్కడి విద్యార్థినీలకు ఇంటర్మీడియట్ విద్యకు సంబంధించిన మోటివేషన్ క్లాసులు ఇవ్వడం జరిగింది. తమ ప్రభుత్వ జూనియర్ కళాశాల సౌకర్యాల గురించి, సైన్స్ ల్యాబ్స్ కళాశాల స్థితిగతుల గురించి పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు సి కృష్ణయ్య పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, విద్యార్థులు నిత్య విజ్ఞాన అన్వేషపరులని, బద్ధకాన్ని కలిగి ఉండకూడదని, తప్పించుకునే తత్వం ఉండరాదని, అబద్ధాలు చెప్పడం ఉండకూడదని, వాయిదా వేయడం ఉండరాదని, క్రమశిక్షణను కలిగి ఉండాలని, రోజువారీగా క్రమం తప్పకుండా క్లాసులను వింటూ ఎప్పటికప్పుడు ఇంటికి వెళ్లి అన్ని సబ్జెక్టులను టైం టేబుల్ ఏర్పాటు చేసుకొని చదువుకోవాలని, వాటికి సంబంధించిన ప్రశ్న జవాబులు రాసుకొని, రోజువారీగా అన్ని సబ్జెక్ట్స్ స్లిప్ టెస్టులు రాయడానికి సిద్ధం గా ఉండాలని తెలియజేశారు. చదువును వాయిదా వేయడం, తప్పించుకునే తత్వం, బద్ధకం, నిర్లిప్తత, సమయపాలన పాటించకపోవడం, క్రమశిక్షణ రహిత్యంగా ఉండడం, అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. పరీక్షల సమయంలో ఏకాగ్రతతో చదవాలని అప్పుడే విజయాన్ని సాధించవచ్చు అని తెలిపారు. విద్యార్థుల ఆలోచనలు ఎప్పుడు మంచి పాజిటివ్ ఆలోచనలతో కలిగి ఉండాలన్నారు. క్రమశిక్షణతో కూడుకున్న విద్యార్థి ఎప్పటికీ అపజయాన్ని చదువు చూడదని , విజ్ఞానవంతులుగా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తాడని తెలిపారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కమిషనర్, మరియు వనపర్తి జిల్లా డిఐఈఓ గారి ఆదేశాలతో ప్రతిరోజు ఒక స్కూల్ కు వెళ్లి పదవ తరగతి విద్యార్థులను కలుస్తూ మోటివేషన్ క్లాస్ ఇస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్య విషయాలను నిరంతరం అంకితభావంతో సాధన చేసిన విద్యార్థులు గొప్పవారు అవుతారని తెలియజేస్తూ, ఏకాగ్రత ఎలా సాధించవచ్చో విద్యార్థులకు ప్రాక్టికల్గా కొన్ని సెకండ్లతో కూడుకున్న సమయాన్ని విద్యార్థులకు ఇచ్చి, సున్నాల అక్షరాలతో రాయిస్తూ,వాళ్లకు అర్థమయ్యే విధంగా, విద్యార్థులు ఏకాగ్రతను సాధిస్తే విజయం ఎలా సాధించవచొ ప్రాక్టికల్ గా సున్నాల అక్షరాలతో వారి చేత వ్రాయించి, వారికి అర్థమయ్యే విధంగా ప్రాక్టికల్ గా చూపించడం జరిగింది. మా పాఠశాల విద్యార్థులకు మానసిక ఒత్తిళ్లకు గురికాకుండా ఈరోజు సైకాలజీ మోటివేషన్ క్లాస్ కూడా ఇప్పించడం జరిగింది అని తెలియజేశారు. మా పిల్లలు తప్పకుండా మీ ప్రభుత్వ జూనియర్ కళాశాల చేరుతారని తెలియజేశారు. ఇంగ్లీష్ లెక్చరర్ నవీన్ కుమార్, గణిత అధ్యాపకుడు రవీందర్ మాట్లాడుతూ , పరీక్షలు అంటే భయపడద్దని, చదువు మరియు పరీక్షలు మన విజ్ఞానాన్ని, మన తెలివితేటలను పరీక్షించుకోవడమేనని, ఏ విద్యార్థి కూడా భయంతో ఆత్మహత్యలు చేసుకునే ఆలోచనలు రాకూడదని, అలా వస్తే అవివేకంతో కూడుకొని ఉంటాయని ,సమయాని కేటాయించుకుని చదువుకుంటే ఎలాంటి ఇబ్బందులు రావని పరీక్ష భయం ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా విద్యాలయం ఎస్ఓ పద్మ, అనురాధ టీచర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేర్ అధ్యాపకులు సి, కృష్ణయ్య, కృష్ణకుమారి, నవీన్ కుమార్. రవీందర్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
19 ఫిబ్రవరి 2025

## మున్సిపల్ కార్మికులకు ప్రతినెల 5 తారీకు లోపల వేతనాలు అందివ్వాలి..




కోస్గి మేజర్ న్యూస్: మున్సిపల్ కార్మికులకు ప్రతినెల 5 తారీకు లోపు వేతనాలు అందివ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ డిమాండ్ చేశారు. మంగళవారం కోస్గి మున్సిపల్ కార్యాలయం ఎదుట బోజన విరామం సమయంలో జరిగిన కార్మిక నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెరగడం లేదన్నారు.అరకోర ఇచ్చే వేతనాలు కూడా నెల రెండు నెలల పాటు ఆలస్యంగా ఇవ్వడం కార్మికులు అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వడ్డీ వ్యాపారుల ఆశ్రయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కోస్గి మున్సిపాలిటీ కార్మికులకు జనవరి నెల వేతనం నేటి వరకు అందలేదని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ కోస్గి మున్సిపాలిటీ నాయకులు దశరథ,అంజిలయ్య, శ్రీనివాసులు ,వెంకటయ్య తదితరులతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

## పీ యూ అధికారుల చేయూత



**మహబూబ్ నగర్ పీయూ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో బోధనేతర ఉద్యోగులుగా పని చేస్తున్న దశాదేవి, రాజశేఖర్ లు అనారోగ్య కారణాల రీత్యా మృతి చెందారు.పీ యూ అధికారులు వీసీ ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్ప ,అకాడమీ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా చంద్రకిరణ్ ,ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,సూపరిండెంట్ రవీందర్ లు కలిసి చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 3,50,000 వేల రూపాయలను బాండ్ల రూపంలో వారి కుటుంబ సభ్యులు సుకన్య కు, సుభాష్ గౌడ్ లకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా బోధనేతర సంఘం అధ్యక్షులు రామ్మోహన్ జి ,ఉపాధ్యక్షులు పర్వతాలు ,కార్యవర్గ సభ్యులు రామకృష్ణ కలిసి మానవతా దృక్పధం తో స్పందించి, ఆర్థిక భరోసా ఇచ్చినందుకు అధికారులకు ధన్యవాదములు తెలిపారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ%శీ% (తపస్ ) మండల కార్యవర్గం ఎన్నిక





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రం స్థానిక యం.ఆర్.సి కార్యాలయం లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ%శీ% (తపస్ ) మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులు గా రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి గా వెంకటేశ్వర్ రెడ్డి, కోశాధికారిగా శివప్రసాద్ నీ ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బాబూనాయుడు మాట్లాడుతు తపస్ సంఘం నిరంతరం విద్యారంగా అభివృద్ధి కొరకు కృషిచేస్తుందని ఉద్ఘటి%శీ%చారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిది దుతు సమాజాన్ని దేశాన్ని ఉన్నత స్థాయిలో తీసుకెళ్ళే విదంగా తపస్ సభ్యులు కృషి చేయాలనీ, విద్యార్థులలో దేశభక్తి నిర్మాణం చేయాలనీ సూచించారు.ఈ సమావేశం లో ప్రదనోపాధ్యాయురాలు సరస్వతి, మోహన్, మొహన్ రెడ్డి, కృష్ణకుమార్, కరుణాకర్, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గురుబ్రహ్మ అవార్డు అందుకున్న శ్రీ సాయి స్కూల్ కరస్పాండెంట్ సాయి లీలా




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ సాయిలీల కు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా సూచిరిండియా ఫౌండేషన్ వారు గురుబ్రహ్మ అవార్డును లలిత కళా తోరణం హైదరాబాదులో అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు శేషమ్మ, మురళీధర్, గోపాల్ రెడ్డి, కవిత, సురేందర్ నాథ్, ప్రిన్సిపాల్ బాలప్ప, ఉపాధ్యాయులు అమీనా, హెచ్.నర్సింహా,సునీల్ రెడ్డి,సురేందర్ గౌడ్ తదితరులు అభినందనలు తెలిపారు.

## హెూటల్స్ టిఫిన్ సెంటర్ లు తనిఖీ చేసిన అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ విజయ్ కుమార్




**పాలమూరు మేజర్ న్యూస్:** అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ విజయ్ కుమార్ సిబ్బందితో కలిసి మహబూబ్ నగర్ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో మంగళవారం పలు టిఫిన్ సెంటర్లు ,హెూటల్స్ ,టీ పాయింట్, సూపర్ మార్కెట్ లను తనిఖీ చేశారు. నిర్వాహకులు వినియోగించే టీ పౌడర్స్,పప్పులు, నూనెలు ప్రమాణాలకు లోబడి ఉన్నాయా లేదా అని అంశాలను పరిశీలించారు.శుభ్రత పాటించని పలు సముదాయాలకు నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ హెూటల్లు, టీ కొట్లు, సూపర్ మార్కెట్ నిర్వాహకులు నిబంధనలు పాటించాలని చెప్పారు. సేకరించిన శాంపిల్స్ స్టేట్ ఫుడ్ లాబరేటరీ కి పంపిస్తామన్నారు. కల్తీ నిర్ధారణ జరిగితే క్రిమినల్ కేసు చట్ట ప్రకారం రిజిస్టర్ చేయాల్సి వస్తుందన్నారు. జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ మనోజ్ కుమార్, సిబ్బంది శ్రీలత, కరుణాకర్,ఆంజనేయులు పాల్గొన్నారు.

# బీసీ రీ సర్వే పకడ్బందీగా జరపాల్సిందే

### - బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు డిమాండ్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బీసీ కుల గణన రీ సర్వే పకడ్బందీగా జరపాలని, గతంలో మాదిరిగా అసంపూర్తిగా చేసి తప్పుడు బీసీ లెక్కలు చూపెడితే ప్రభుత్వానికి పుట్టగతులు లేకుండా చేస్తామని బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం బీసీ కుల గణన నివేదికపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ 1931మరియు 2025 కు ఎంతో ప్రాముఖ్యత సంవత్సరం అని గతంలో 1931 బ్రిటిష్ ప్రభుత్వం జరిపిన కులగల చివరిదిగాక ఇప్పుడు మళ్ళీ 2025 లో చేసిన కుల గణన చరిత్రలో నిలిచి పోయే సంవత్సరమన్నారు. ఈ సమగ్ర కులగణన బీసీలను తక్కువ చేసి చూపించడం అగ్రవర్ణాలను ఎక్కువ చేసి చూపించడంలో ఆంతర్యం ఏమిటో బీసీ సమాజానికి సమాధానం చెప్పాలన్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాను కాపాడుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకమని, ఇది ఎంతో కాలం నిలవదని రేపు జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదేవిధంగా బీసీలకు వ్యతిరేకంగా ముందుకు వెళితే ప్రభుత్వాన్ని ఇంటికి పంపడం ఖాయమని సూర్యారావు అన్నారు. బీహార్ రాష్ట్రంలో కులగణన చేస్తే 26 సార్లు అక్కడ ముఖ్యమంత్రి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తే మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క రోజు కూడా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పాపాన పోలేదంటేనే ఆయన బీసీలపై ఎంత వ్యతిరేకంగా ఉన్నాడో అర్థమవుతుందన్నారు. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ ,రేపు జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మనఓటు మనకే వేసుకుందాం అని నిదానంతో ముందుకెళ్లి అత్యధికంగా స్థానిక సంస్థల్లో బీసీ లు గెలవాలని జనరల్ స్థానాల్లో కూడా బీసీలు పోటీలో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకుడు బాబు గౌడ్, బీసీ సమాజ్ నల్గొండ ఉమ్మడి జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, వనపర్తి ఐక్యవేదిక కన్వీనర్ సతీష్ యాదవ్, బీసీ సమాజ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, బీసీ సమాజ్ రైతు విభాగం రాష్ట్ర కన్వీనర్ పాండురంగ యాదవ్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, మాజీ సర్పంచులు వెంకటనారాయణ ,శ్రీనివాస్ గౌడ్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సత్యనారాయణ సాగర్, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ నియోజకవర్గ కన్వీనర్ దుర్గేష్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి విభాగం నాయకుడు తాయప్ప తో పాటు పాలమూరు పట్టణ రజక సంఘ, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులతో పాటు జడ్చర్ల, దేవరకద్ర, మక్తల్, కొడంగల్, వనపర్తి, నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి చెందిన బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని సీఐటీయూ వినతి

**పాలమూరు మేజర్ న్యూస్ :** ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియూ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ విజయేంద్ర బోయి కి వినతిపత్రం అందించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వరదగాలన్న, నాయకులు కృష్ణయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్, భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి తిరుమలయ్య ఉన్నారు. జిల్లాలో ఇసుకను బడుగు బలహీన వర్గాలకు ,ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా సరఫరా చేయాలని, జిల్లాలో డీసీఎల్ ఆఫీసులో పెండింగ్ లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లైయిమ్ లను తక్షణమే పరిష్కరించాలని, వెల్ఫేర్ బోర్డులో అడ్వైజర్ సభ్యులుగా అన్ని కార్మిక సంఘాల నుంచి నియమించాలని,వెల్ఫేర్ బోర్డులో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని ,డీసీఎల్ లేబర్ కమిషనర్ ఆఫీస్ లో పెండింగ్లో ఉన్న కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ లను చేయించాలని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు రెన్యువల్ బీమా కార్డులు, కొత్తగా నమోదు చేసుకునే కార్డులు, క్లెయిమ్స్ ఆన్లైన్లో రావడంలేదన్నారు. ఇస్రం కార్డును ప్రతి ఒక్కరికి ఇవ్వాలని, ఇటుక బట్టీలు ,పెద్ద పెద్ద ప్రాజెక్టుల నిర్మాణంలో, జాతీయ రహదారుల నిర్మాణంలో ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వలస కార్మికులను వెల్ఫేర్ బోర్డు లో చేర్చి భీమా కార్డులు ఇవ్వాలన్నారు.ల్యాప్స్ అయిన కార్డను తిరిగి రెన్యువల్ చేయించాలని, వారు విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి డీసీఎల్ తో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.

# చదువుతోపాటు కరాటే మార్షల్ ఆర్ట్స్ లో ప్రతిభచాటాలి



**పాలమూరు మేజర్ న్యూస్ :**విద్యార్థులు చదువుతోపాటు కరాటే మార్షల్ ఆర్ట్స్, ఇతర క్రీడల్లో ప్రతిభచాటాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్ అన్నారు. నారాయణపేట పట్టణంలో ఇటీవలే జరిగిన 24వ జాతీయస్థాయి కరాటే చాంపియన్షిప్ లో మెరుగైన ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన కింగ్ షోటోకాన్ కరాటేడూ ఇండియా విద్యార్థులను మంగళవారం జిల్లా కేంద్రంలో వినోద్ కుమార్ అభినందించి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఆయన మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ తో శారీరక ధృడంగా ఉండవచ్చన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న పరీక్షల్లో విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కింగ్ చోటకన్ కరాటే అకాడమీ విద్యార్థులు నేపాల్, వైజాగ్ అంతర్జాతీయ స్థాయిలలో రణిస్తూ మహబూబ్నగర్ జిల్లాకు గుర్తింపు తెస్తున్నందుకు శిక్షణ అందజేస్తున్న మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీని అభినందించారు. కింగ్ షోటోకాన్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ జాతీయస్థాయి కరాటే పోటీల్లో 16 ఏళ్ల పైబడి విభాగంలో కటా బ్రౌన్, బ్లాక్ బెల్టు లో మహ్మద్ హుజేఫా షరీఫ్ గ్రౌండ్ చాంపియన్షిప్, బంగారు పతకం. 17 ఏళ్ల విభాగంలో హఫ్సా బేగం (మోమిన్ వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల) కలర్ బెల్టు కటాలో గ్రాండ్ చాంపియన్, బంగారు పతకం, కలర్ కటా లో అయేషా బేగం (మోమిన్ వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల)బంగారు పతకం, 13 ఏళ్ల విభాగంలో ఖిజ్రబేగం(ఆల్ నురు స్కూల్ ) కలర్ బెల్టు కటాలో బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కింగ్ షోటోకాన్ కరాటే వైస్ చైర్మన్ చెన్న వీరయ్య పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందించిన విద్యాశాఖాధికారులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఐనాపుర్ లోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం సమయపాలన పాటించని హెచ్ఎం, ఉపాద్యాయులు ఇష్ట రాజ్యాంగ విధులు నిర్వహణ అనే అంశంపై సూర్య పత్రిక లో ప్రచురితం కావడంతో స్పందించిన విద్యశాఖ అధికారులు మంగళవారం ఐనాపూర్ పాఠశాలల్లో సూర్య కథనంపై ఆర తీశారు. ఇక మీదట ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రధానోపాధ్యాయులు ,ఉపాద్యాయులు తప్పకుండా సమయపాలన పాటించాలన్ని లేనియెడల కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ విషయం సూర్య మేజర్ న్యూస్ తో ఎంఈఓ నిజాముద్దీన్ మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పాఠశాలకు ఆలస్యం రావడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులపై జిల్లా విద్యాశాఖాధికారికి నివేదిక పంపించినట్లు తెలిపారు.

## జిల్లా బిజెపి అధ్యక్షుడీ గా నామినేషన్ వేసిన భాస్కర్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఉట్కూర్ మండల కేంద్రానికి చెందిన భాస్కర్ నారాయణపేట బీజేపీ జిల్లా అధ్యక్షుని కోసం మంగళవారం జిల్ల కేంద్రంలో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది గతంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో బిజెపి కోసం వివిధ హెూదాల్లో ఉట్కూ ర్ గ్రామ సర్పంచిగా ఆయన పనిచేసినట్లు తెలిపారు జిల్లా అధ్యక్షుడు గా తనను ఎన్నుకోవాలాన్నారు.

## బ్యూటీ అండ్ వెల్నెస్ ఒకేషనల్ విద్య కోర్స్ ప్రాక్టికల్స్




**ధరూర్ మేజర్ న్యూస్ :** ఉప్పేర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించిన బ్యూటీ అండ్ వెల్నెస్ ఒకేషనల్ విద్య కోర్సు ప్రాక్టికల్స్ కు ఎగ్జామినర్ గా సుమీత్ఆరోరా (కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి) హర్యానా రాష్ట్రం నుంచి వచ్చి పాఠశాల విద్యార్థుల యొక్క నైపుణ్యాన్ని మరియు రికార్డులను పరిశీలించి ఒక్కొక్కరి వద్ద ప్రాక్టికల్ చేయించి, వైవా కూడా అడగడం జరిగింది .పాఠశాలలోని బ్యూటీ అండ్ వెల్నెస్ ఉపాధ్యాయుని జి.టి.కవిత విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని సుమీత్ అరోరా అన్నారు విద్యార్థుల యొక్క పర్ఫామెన్స్ బాగుందని, క్రమశిక్షణతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమం ఉప్పేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డి.గౌరీశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## మల్దకల్ నూతన తహసిల్దార్ షాహిదా బేగం




**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల తహసిల్దార్ గా షాహిదా బేగం మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. కేటి దొడ్డి మండలం నుండి బదిలీపై మల్దకల్ కు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న తహసిల్దార్ జుబేర్ మొహిద్దిన్ హైదరాబాదులోని సర్వేర్ డిపార్ట్మెంట్ బదిలీపై వెళ్లారు. నూతన తహసిల్దార్ షాహిదా బేగం మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అంతకుముందు కార్యాలయం సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యుత్ ఉపకేంద్రాలకు విద్యుత్ అంతరాయం
## ఉదయం 10 నుండి 2 గంటల వరకు

**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం అప్పక్ పల్లి లో 132 కే.వి. ఉప విద్యుత్ కేంద్రానికి మద్దూర్ 132 కే.వి. నూతన లైన్ ఏర్పాటు చేస్తున్నందున బుధవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సింగారం, కోటకొండ, చిన్న జట్రం , కోల్లంపల్లి, అప్పక్ పల్లి, ఉప విద్యుత్ కేంద్రాలకు విద్యుత్ సరఫరా ఉండదని నారాయణపేట రూరల్ ఏఈ సాయినాథ్ రెడ్డి తెలిపారు. కావున ఈ ఉప విద్యుత్ కేంద్రాల కింద ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదు వ్యవసాయ రంగానికి మరియు కమర్షియల్ రంగాలకు విద్యుత్ అంతరాయం ఉంటుంది కాబట్టి రైతులు, వ్యాపారస్తులు విద్యుత్ అధికారులకు సహకరిచాలని ఆయన కోరారు.

## సి వి రామన్ అవార్డులు అందుకున్న శ్రీ సాయి స్కూల్ విద్యార్థులు




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ విద్యార్థులు సర్ సి వి రామన్ ప్రతిభ పరీక్ష లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో పదవ తరగతి విభాగంలో జిల్లా ద్వితీయ స్థానం సాధించిన మల్లు అర్జున్ కు,ఎనిమిదవ తరగతి విభాగంలో జిల్లా ప్రథమ స్థానం సాధించిన డి.మేఘన కు ,అదేవిధంగా ఆరవ తరగతి విభాగంలో జిల్లా ద్వితీయ స్థానం సాధించిన శ్రీజ కు లలిత కళా తోరణం హైద్రాబాద్ లో సూచిరిండియా ఫౌండేషన్ వారు సినీ నటుడు రావు రమేష్,మరియు సూచిరిండియా ఫౌండేషన్ సి ఇ ఓ డాక్టర్ కిరణ్ చేతుల మీదుగా సి వి రామన్ యంగ్ జీనియస్ అవార్డులను అందచేశారు. ఈ అవార్డు అందుకున్న విద్యార్థులను పాఠశాల నిర్వాహకులు శేషమ్మ, మురళీధర్, కవిత,గోపాల్ రెడ్డి,సురేంద్ర నాథ్,పాఠశాల ప్రిన్సిపాల్ బాలప్ప, సునీల్ రెడ్డి,అమీనా, హెచ్.నర్సింహా,సురేందర్ గౌడ్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు అభినందించారు.

# సలహా మేరకే యాంటీబయటిక్స్ వాడాలి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** వైద్యుల సూచన మేరకే యాంటీబయాటిక్స్ వాడాలని, మితిమీరిన.. తగ్గిన ప్రమాదమేనని సెయింట్ పౌల్స్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుస్మిత అన్నారు. డాక్టర్ బి.ఆర్.ఆర్. గవర్నమెంట్ డిగ్రీ కళాశాల సూక్ష్మజీవ శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో వ్యాధికారక సూక్ష్మ జీవుల నిర్మూలనలో వాడే యాంటీబయాటిక్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తగా సెయింట్ పాయస్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ సుస్మిత హాజరై మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రతి సంవత్సరం 4.95 మిలియన్ల మరణాలు సంభవిస్తున్నాయని, ఈ పరిస్థితి సంభవించడానికి కారణం డాక్టర్లు సూచించిన విధంగా యాంటీబయాటిక్స్ని వినియోగించకపోవటం , అతిగా వినియోగించుకోవడం కూడా కారణమేనని తెలిపారు. జలుబు లాంటి వైరస్ వల్ల కలిగే వ్యాధులకి యాంటీబయాటిక్స్ ను వాడకూడదని, యాంటీబయాటిక్స్ ని డాక్టర్స్ సలహా మేరకు వినియోగించాలని ఈ కార్యక్రమంలో తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుకన్య, సూక్ష్మ జీవశాస్త్రం విభాగ అధిపతి డాక్టర్ మాధురి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నర్మదా అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగస్తులకు ప్రార్థనలు చేసుకునే వెసలుబాటు కల్పించినందుకు ప్రభుత్వానికి షూక్రియా...



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రం లో మజీద్ %-%దే -హుసేని మజీద్ రంజాన్ సందర్భంగా రంగులతో ముస్తాబు చేసుకుంటున్న ముస్లిం సోదరులు ప్రభుత్వం తీపి కబురు ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి,సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి,మంత్రి వర్యులకు,శాసన సభ్యులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ముస్లిం సోదరుల పవిత్ర మాసం రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగస్తులకు పని వేళల్లో గంట ముందే ఇంటికి వెళ్లి ప్రార్థనలు చేసుకునే వెసలుబాటు కల్పించినంకు షూక్రియా ,ముస్లిం ఉద్యోగస్తులకు రమజాన్ మాసం అనగా 2-3-2025 నుండి 31-3-2025 వరకు గంట ముందే అనగా 4 గంటలకు ఇంటికి వెళ్లి ఇఫ్తార్, ప్రార్థన చేసుకునే విధంగా వెసలుబాటు కల్పించింది.ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ మిడ్జిల్ మజీద్ %-%దే %-%హుసేని సదర్ మహమ్మద్ జహంగీర్ ,ఇమామ్ ఇర్ఫాన్ మౌలానా ,మౌజం మహబూబ్ ,హకీం పాషా ,అబ్దుల్ నబీ ,గౌస్ ,జహీర్ ,మతీన్ ,సూర్య రిపోర్టర్ నిరంజన్ ,మండల ముస్లిం సోదర, సోదరీమణులు ప్రభుత్వ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.

## ఘనంగా తెలంగాణ తోలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ధరూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సాధకుడు,రాష్ట్ర జాతిపిత,రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క జన్మదిన వేడుకలకు గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి కెసిఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి,సంబరాలు చేసుకున్నారు. అంతక ముందు బాసు హనుమంతు నాయుడును ఎల్కూర్ గ్రామస్తులు బాణాసంచా కాల్చి,పెద్ద ఎత్తున స్వాగతం పలికారు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బంధవు,కెసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఎల్కూర్ గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు జరుపుకోవడం, ఆ వేడుకలకు నన్ను ముఖ్య అతిథిగా పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉంది అని అన్నారు రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి కెసిఆర్ రాష్ట్రం సాధించారని తెలిపారు.ప్రాంత అభివృద్ధి,అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని తెలిపారు. 10 ఏళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్ర అన్ని రంగంలో అభివృద్ధి చెందిందని బాసు హనుమంతునాయుడు గుర్తు చేశారు కానీ 10 ఏళ్లలో జరిగిన అభివృద్ధి గడచిన సంవత్సరం కాలాలో చాలా నష్టానికి గురవుతుందని విమర్శించారు.కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు..తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని బాసు హనుమంతు నాయుడు ఆకాక్షించారు.భగవంతుడి ఆశీర్వాదం తో నిండు నూరేళ్లు చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, యూత్ సభ్యులు,ఎల్కూర్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గత 30 ఏళ్ల నుండి పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం...
### - జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశమని, జిల్లా ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత తెలిపారు. మంగళవారం జిల్లా ప్రధాన న్యాయస్థానంలో సమావేశ మందిరంలో మార్చి 8వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ పై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వీ రజనీతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ మార్చి 8వ తేదీన జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను, వివాదాలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా కోర్టులకు వెచ్చించే సమయాన్ని ఆదా చేసుకోవడమే కాకుండా, కోర్ట్ ఫీజు కూడా వాపస్ పొందవచ్చు అని చెప్పారు. ఏదైనా కేసు ఒకసారి లోక్ అదాలత్ పరిష్కారం అయ్యింది అంటే అది శాశ్వతంగా పరిష్కారమైనట్లేనని చెప్పారు. లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమవుతున్న కేసుల విషయంలో, రాష్ట్రంలో వనపర్తి జిల్లా స్థానం రాను రాను మెరుగుపడుతోందన్నారు. గత డిసెంబర్ 14 వ తేదీన నిర్వహించిన లోక్ అదాలత్ లో వనపర్తి జిల్లా కోర్టు అత్యధిక కేసులను పరిష్కారం చేసి రాష్ట్రంలో 22వ స్థానంలో నిలిచిందని చెప్పారు. మార్చి 8వ తేదీన జరగబోయే లోక్ అదాలత్ లో మరిన్ని కేసుల పరిష్కారం ద్వారా వనపర్తి జిల్లా కోర్టు మరింత మెరుగైన స్థానాన్ని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ





**కృష్ణ మేజర్ న్యూస్ :** రాష్ట్ర సాగర యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కున్సి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ సమక్షంలో 100 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాగర యువజన సంఘం అధ్యక్షులు మార్క సురేష్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడంలో భాగంగా బ్యాగులను విద్యార్థులకు అందజేయడం జరిగిందన్నారు. నాణ్యమైన విద్య ప్రభుత్వ బడుల్లో సాధ్యమని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలకు దీటుగా పోటీ పడి క్రమశిక్షణ శ్రద్ధతో,చదవి మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులకు నూతన విద్యా ప్రమాణాలతో విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులకు బ్యాగులు అందించిన సాగర యువజన సంఘం అధ్యక్షులను పాఠశాల బృందం శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగర యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, రాష్ట్ర కోశాధికారి సాయి గణేష్, సెక్రటరీ మన్నే మంకుశ, శ్యామ్, హనుమంతు, రమేష్, జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, ఉపాధ్యాయులు పద్మాలత, నరేందర్,అనిత, అమృత, రమేష్, శరణబసవ ,సుప్రజ ప్రియాంక, చంద్రకళ,నాయకులు ఆనంద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** చెన్నవెల్లిలో పొట్ట లక్ష్మయ్య(55) అనారోగ్యంతో మరణించారు. చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిట్టల రాములు, జంగయ్య, ఎర్ర కృష్ణ,లక్ష్మయ్య, పరుశురాం, భరత్, యాదయ్య, శేఖర్, సురేష్, జంగయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ శిక్షణలో పాల్గొన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణవర్ధన్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్ :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో నిర్వహిస్తున్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర ట్రైన్నింగ్ క్యాంపులో పాల్గొన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జి కృష్ణ అల్లవారు ని సన్మానించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణ వర్ధన్ రెడ్డి ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య ,దేవరకద్ర నియోజకవర్గ అధ్యక్షులు లక్ష్మి కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో 7వ వార్డులో మరణించిన పల్ల సుబ్బమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో 7వ వార్డుకు చెందిన పల్ల సుబ్బమ్మ ఈరోజు మంగళవారం మరణించడం జరిగింది స్థానిక మాజీ కౌన్సిలర్ నక్క రాములు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది వార్డు పెద్దలు శ్రీను సారు కోర్టు రిటైర్డ్ ఆఫీసర్ సత్యనారాయణ సార్ వార్డు నాయకులు అందరు కలిసి మరణించిన పల్ల సుబ్బమ్మ గారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## కార్మికుల హక్కుల కోసం పోరాటం

### - ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములుయాదవ్



**పాలమూరు మేజర్ న్యూస్:** కార్మికుల హక్కుల కోసం ఐఎన్టీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రాములుయాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జాతీయ ఐఎన్టీయూసీ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాములుయాదవ్ తదితరులు కేక్ కట్ చేశారు. అనంతరం రాములుయాదవ్ మాట్లాడుతూ నిరంతరం కార్మికుల సంక్షేమం కోసం పనిచేసే నాయకుడు సంజీవరెడ్డి అని అన్నారు. 60 ఏళ్ల నుంచి కార్మికుల హక్కుల కోసం పాటుపడుతున్నారని అన్నారు. సంజీవరెడ్డి నేతృత్వంలో ఐఎన్టీయూసీకి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుద్ధారం సుధాకర్ రెడ్డి, లక్ష్మణ్, ఆయా కార్మిక విభాగాల ఐఎన్టీయూసీ నాయకులు డి.శ్రీనివాసులు, రాములు , మహేష్ పాల్గొన్నారు.

### పేట నుండి శ్రీశైలానికి శివస్వాముల పాదయాత్ర



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రనికి చెందిన శివస్వాములు మంగళవారం రోజు శ్రీ శ్రీ శ్రీ నారాయణ స్వామి మఠం శివాలయం గురు స్వాముల ఆధ్వర్యంలో నారాయణపేట నుండి శ్రీశైలం వరకు పాదయాత్ర మార్గము లో బయలుదేరడం జరిగింది. గురుస్వాములు ఇరుముడులు కట్టి పూజలు చేయగా, మహిళల మంగళ హారతులు, శరణుఘోషల మధ్య స్వాములు పాదయాత్రకు తరలివెళ్లారు. 41 రోజులపాటు కఠిన నియమాలతో మాలధారణ చేసి ఇరుముడులు కట్టుకొని శ్రీశైలంలో సమర్పించడం తో స్వాముల జన్మకు సార్థకత ఏర్పడుతుందని గురుస్వాములు తెలిపారు.

## గ్రాడ్ గురు - ఉద్యోగావకాశాలు షురూ



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** సమకాలీన మార్కెట్ అవసరాలకు తగిన విధంగా విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలు పెంచడానికి కళాశాల ఫిజిక్స్ విభాగం గ్రాడ్ గురు బృందాన్ని మంగళ వారం కళాశాలకి ఆహ్వానించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. పద్మావతి మాట్లాడుతూ ,విద్యార్థులకు సాంకేతిక ఔద్యోగికతకి సంబంధించిన కౌశలాలు అందించడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యం అన్నారు.పాఠాలతో బాటు జీవిత పాఠాలు నేర్పే ఇటువంటి ఉపయోగకరం కార్యక్రమాన్ని శ్రమకోర్చి నిర్వహిస్తున్న ఫిజిక్స్ విభాగాన్ని ప్రశంసిస్తూ,విద్యార్థులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని వైస్ ప్రిన్సిపాల్ డా.కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఫిజిక్స్ విభాగాధ్యక్షులు డా.విద్యారాణి మాట్లాడుతూ ,విద్య,ఉపాధి మధ్య అంతరా న్ని పూరిస్తూ, చదువుతో పాటు ఉద్యోగ నైపుణ్యాలను పెంచే ఇంటర్న్ షిప్ నిర్వహించడం,మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశమివ్వడం గ్రాడ్ గురు టీం తో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమ ప్రధాన అజెండా అన్నారు.100కి పైగా విద్యార్థులు ఈ ఇంటర్న్షిప్ లో చేరారు.కళాశాలకి వచ్చిన గ్రాడ్ గురు త్రిసభ్య టీమ్ లో సందీప్ (చీఫ్ బిజినెస్ ఆఫీసర్),ఆశ్రిత్ (అసిస్టెంట్ జనరల్ మేనేజర్),నితిన్ (ప్రధాన సలహాదారు)లు ఉన్నారు. విద్యార్థులు ఇంటర్ షిప్ కి సంబంధించి అనేక సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల పరీక్షల నిర్వహణ అధికారి డా.సురేష్, చరిత్ర విభాగాధిపతి శివప్రసాద్ తెలుగు సహాయ ఆచార్యులు సుభాషిణి, జువాలజీ సహాయచార్యులు డా.కె.సుభాషిణి,భౌతిక శాస్త్ర అధ్యాపకవర్గం రజిని,బాలాజీ శ్రీనివాస్,సునీత లు పాల్గొన్నారు.

## గ్యాస్ వర్కర్స్ యూనియన్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** తెలంగాణ కుకింగ్ గ్యాస్ వర్కర్స్ యూనియన్ 5వ మహాసభ ఈనెల 23న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు ఈ మేరకు మంగళవారం అచ్చంపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు .అచ్చంపేట మాజీ ఎంపిపి రామనాథం లు అతిథులుగా హాజరై యూనియన్ గోడ పత్రికను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ అనేక సమస్యలతో సతమవుతమవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ డెలివరీ వర్కర్స్ లకు కనీస వేతన చట్టాలను అమలు చేయాలన్నారు. డీలర్లు డెలివరీ వర్కర్స్ కు కనీస వేతనాలతో పాటు, ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల భద్రతకు యాజమాన్యాలు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుకింగ్ గ్యాస్ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని. వారాంతపు, పండుగ సెలవులను తప్పనిసరి ఇవ్వాలని,. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు 5 లక్షల ఆరోగ్య బీమా, 50 లక్షల ప్రమాద బీమా కల్పించాలని కార్మికులకు ఆటో రిక్షాలు ఏజెన్సీ లే ఇప్పించి వాటి నిర్వహణ బాధ్యత కూడా తీసుకోవాలన్న డిమాండ్లతో మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ పెద్ద సంఖ్యలో హాజరై 5వ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు గోర శ్యామ సుందర్ గౌడ్,అచ్చంపేట యూనియన్ నాయకులు సోమ్లా నాయక్,మహమ్మద్ ఖలీల్,భవసింగ్, షారుఖ్, మక్బూల్, సుబ్రహ్మణ్యం, శివలాల్,జానీ, రవి, రాజు,రాములు తదితరులు పాల్గొన్నారు.

## "సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి"



**అమరచింత, మేజర్ న్యూస్:** సైబర్ నేరాలకు గురికాకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కోరారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాలులో సైబర్ సెక్యూరిటీ విద్యార్థులకు, చేనేత కార్మికులకు మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ హైదరాబాదు వారిచే అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్, ఎం ఎస్ ఎం ఈ నోడల్ ఏజెన్సీ మేనేజర్ రాజ్ కుమార్, ఆర్ డి ఎస్. సీఈఓ చిన్నమ్మ థామస్ లు హాజరై సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ సమాజంలో సైబర్ నేరాల నుంచి తీవ్ర వ్యతిరేకత కు గురై ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. కొంతమంది సైబర్ నేరాలకు గురవుతూ ఆత్మహత్యలు కూడా పాల్పడిన సంఘటనలు ఉన్నావని వివరించారు. ఎవరైనా అపరిచితులు ఫోన్ ద్వారా లక్కీ డ్రాలో లక్షల రూపాయలు వచ్చావని లేనిపోని అబద్ధాలు తెలుపుతూ ఆధార్ కార్డు నెంబర్లను, ఓటిపి నెంబర్లను తెలపమని చెప్తారు. వాటిని మాత్రం అపరిచితులకు తెలపకుండా ఉండాలని ఆయన కోరారు. తక్షణమే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. ప్రజలకు ఏమైనా ఆపద వస్తే వెంటనే పోలీస్ స్టేషన్ ఆశ్రయించి ఫిర్యాదు చేయాలని కోరారు. మహిళలు ఏమాత్రం భయపడకుండా ధైర్యంగా ఉండి పోలీస్ స్టేషన్లో తమకు వచ్చిన ఆపదలను వివరించి పరిష్కరించుకోవాలని కోరారు. మహిళా రక్షణకై ప్రత్యేకంగా మహిళా పోలీస్ స్టేషన్లు ఉన్నావని తెలిపారు. విద్యార్థులందరూ చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నతమైన చదువులను అభ్యసించాలని రావుల గిరిధర్ కోరారు. విద్యార్థుల ప్రవర్తన పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులందరూ శ్రద్ధగా చదివి తమ భవిష్యత్తును బాగు చేసుకోవాలని గిరిధర్ విద్యార్థులకు వివరించారు. చదువే జగత్ కు ప్రధానమని విద్యార్థులందరూ చదువుల పట్ల శ్రద్ధ వహించి ఉన్నతమైన ఉత్తీర్ణతను సాధించాలని కోరారు. విద్యార్థులకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చదువుల పట్ల, ప్రవర్తన పట్ల, భవిష్యత్తును గూర్చి దాదాపు రెండు గంటలసేపు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అమరచింత చేనేత ఉత్పత్తుల కంపెనీ డైరెక్టర్ పబ్బతి వెంకటస్వామి, సీఈవో ఎం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులు





**కృష్ణ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం నియమించిన 2008 డీఎస్సీ ద్వారా ఎన్నికై సందర్భంగా మండలంలోని ప్రాథమిక పాఠశాల ముడుమాల్ ,హిందూపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు ధీ శేఖర్, అఖిల్ కుమార్ సమక్షంలో నూతన ఉపాధ్యాయులు జాయిన్ అయ్యారు. ఆనంతరం వారికి ఆయ పాఠశాలల బృందం విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలపై ఎక్కువ శ్రద్ధ వహించి, ఉపాధ్యాయులు వచ్చేలా కృషి చేసిన మండల విద్యాధికారి నిజాముద్దీన్ కు పాఠశాల ఉపాధ్యాయ బృందం , విద్యార్థుల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు బృందం భారతి, రవికుమార్ ,జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన కొండయ్య



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** బిజెపి జిల్లా అధ్యక్ష పదవి కోసం మక్తల్ పట్టణానికి చెందిన బి. కొండయ్య జిల్లా కేంద్రంలో నామినేషన్ స్వీకరణ అధికారి కట్ట సుధాకర్ రెడ్డి కి మంగళవారం నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. పేట బిజెపి అధ్యక్ష పదవి కోసం నామినేషన్ వేసిన కొండయ్య బిజెపిలో ఎన్నో ఏళ్ల నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. మక్తల్ ఎంపీపీగా పనిచేశారు. బాల్యం నుండి స్వయంసేవకుగా, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బి కొండయ్య ప్రస్తుతం కొనసాగుతున్నారు. వెనుకబడిన మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో పోరాటాలు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీ నాయకులకుకార్యకర్తలకు అందుబాటులో ఉండి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుకు వస్తున్న తమ నేతకు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని బిజెపి నాయకులు కార్యకర్తలు కోరుతున్నారు. కొండయ్య సేవలను బిజెపి అధిష్టానం గుర్తించి నారాయణపేట జిల్లా అధ్యక్షులు పదవి కి అన్ని అర్హతలు ఉన్నా తమ నాయకుడిని ఎన్నుకుంటే నారాయణపేట జిల్లాలో పార్టీకి వన్నె తీసుకువస్తారని పలువురు పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి.

## జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. మంగళవారం పట్టణంలోని కైలాసం గుట్ట వద్ద కల్వకుర్తి రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ మడేలు మాచేశ్వర సీతమ్మ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులతో కలిసి ఆచారి ముఖ్యఅతిథిగా హాజరై కళ్యాణాన్ని తిలకించారు, ఈ సందర్భంగా శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ దైవ మార్గం సన్మార్గమని ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడవాలన్నారు, పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసినందుకు రజక సంఘం నాయకులను ఆచారి అభినందించారు. బిజెపి నాయకులు, రజక సంఘం నాయకులతో అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం రజక సంఘం నాయకులు ఆచారిని శాలువాతో ఘనంగా సత్కరించారు, కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షులు బాబీదేవ్, బిజెపి నాయకులు నరేష్ చారి, విజయ్, పర్వతాలు, రజక సంఘం నాయకులు, శ్రీనివాస్, అంజయ్య, మడేల్, బాలు తదితరులు ఉన్నారు.

## ప్రతి కార్మికుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలి.

## ఐ సి టి సి కౌన్సిలర్ ఎం, లింగయ్య.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రతి కార్మికుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఐ సి టి సి కౌన్సిలర్ ఎం, లింగయ్య తెలిపారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో టిబి, ముక్తభారత్ అభియాన్ వందరోజుల క్యాంపు రఘుపతిపేట పిహెచ్ సి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు, శానిటేషన్ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది కి టిబి ఎక్సరే, బిపి, షుగర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు, హెచ్ఐవి క్యాంపు స్క్రీనింగ్ చేయడం జరిగిందని లింగమయ్య తెలిపారు, కార్మికులు ప్రతి ఒక్కరు సంవత్సరానికి ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు, ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్న బయటపడే అవకాశం ఉంటుందన్నారు, ఆరోగ్యవంతంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ భీమా నాయక్, సిహెచ్ఓ శ్రీనివాస్,సబ్ యూనిట్ ఆఫీసర్ పర్వతాలు, కమిషనర్ మహమ్మద్ షేక్, సూపర్ వైసర్లు ప్రమోద్ కుమార్, వెంకటేష్, ఎస్ టి ఎస్ శరత్, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్స్, టి ఐ ఎన్జీవో, ఎమ్మార్ డి ఎస్, ఓ ఆర్ ఓ, వాణి పీర్ ఎడ్యుకేటర్స్ విజయలక్ష్మి, చెన్నమ్మ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం"ఇందిరమ్మ ఇల్లు"ఈ పథకం క్రింద ఎంపికైన లబ్ధిదారుల జాబితాను క్షేత్రస్థాయిలో మంగళవారం మండల పరిధిలోని ధర్పల్లి,అమ్మాపూర్ గ్రామాలలో ఎంపీడీవో జయరాం నాయక్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్పల్లి మచ్చేందర్,శివరాములు,చెన్నయ్య,బుజ్జమ్మ ,సత్తమ్మ,ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు,ధర్పల్లి పంచాయతీ కార్యదర్శి అనూష,అమ్మాపూర్ పంచాయతీ కార్యదర్శి తాజుద్దీన్,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్లలోని గిరిజన డిగ్రీ గురుకుల కళాశాలను అచ్చంపేటకు తీసుకురావాలి

**- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కి వినతి పత్రం అందజేత**



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటకు కేటాయించిన గిరిజన డిగ్రీ గురుకుల కళాశాలను జడ్చర్ల నుంచి అచ్చంపేటకు తీసుకురావాలని అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణని కలిసి వినతి పత్రం అందించిన అచ్చంపేట గిరిజన సేవా సంఘం నాయకులు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా గిరిజన ఆదివాసీ విద్యార్థుల విద్య కోసం 2017 సంవత్సరంలో 22 గిరిజన డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయటం జరిగింది.తత్ఫలితంగా మన నాగర్ కర్నూల్ జిల్లాకు ప్రభుత్వం ఒక గిరిజన పురుషుల డిగ్రీ కళాశాలను కేటాయించటం జరిగింది. నాగర్ కర్నూలు జిల్లా లో గిరిజన డిగ్రీ కళాశాలను ప్రారంభించడానికి ప్రధాన కారణం ఇక్కడ ఎక్కువ సంఖ్యలో గిరిజన సామాజిక వర్గానికి చెందిన లంబాడీ, చెంచు, ఎరుకల విద్యార్థులు ఉండటమే. ఇందులో బాగంగా కళాశాలని అచ్చంపేటలో 2017 ఆగస్టులో ప్రారంభించటం జరిగింది. ఈ పరిసర ప్రాంతాల్లో గిరిజన ఆదివాసీ విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉండటం వలన గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యా అభివృద్ధి చెందోదనే ఉద్దేశంతో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కళాశాలను 2019 సంవత్సరంలో జడ్చర్ల కు తరలించడానికి ముఖ్య పాత్ర పోషించారు అని అన్నారు అచ్చంపేట శాసన సభ్యులు డా వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజన వర్గంలో ఉన్నటువంటి గిరిజనలకు విద్యా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తా అదే విధంగా గిరిజన డిగ్రీ పురుషుల కళాశాలతో పాటుగా మన్ననూర్ నుంచి మొయినాబాద్ లో తరలించిన సిఓఈ కళాశాలను అచ్చంపేట నియోజన వర్గానికి తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నట్లు చేపారు ఈ కార్యక్రమంలో ఛత్రునాయక్,శ్రీనివాస్ నాయక్, నరసింహ నాయక్,వినోద్ నాయక్,జాను, శక్రు, బలరాం,దశరథం, భరత్ ,రమేష్,శివ, రాహూల్ తదితరులు పాల్గొన్నారు.

# 8వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

**- కళ్ళకు నల్ల గంతలతో నిరసన వ్యక్తం చేస్తున్న బైపాస్ రోడ్డు బాధితులు**

**- బైపాస్ బాధితుల పోరాటానికి సిపిఎం ఎర్రజెండా తోడుగా నిలుస్తుంది.**

**- సిపిఎం సీనియర్ నాయకులు చిలుక బాల్ రెడ్డి**



**చారకొండ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఇండ్లు కోల్పోయిన బాధితులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం 8వ రోజుకు చేరాయి. రిలే నిరాహార దీక్ష చేస్తున్న బాధితులకు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చిలుక బాల్ రెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం దిగివచ్చి బాధితులకు తమ న్యాయమైన కోరికలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫిబ్రవరి 5వ తేదీ నుంచి నేటి వరకు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వానికి విన్నవించిన స్పందన కరువైందని అన్నారు. బాధితులకు ఎర్రజెండా ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ వంగూరు, చారకొండ ఏరియా కమిటీ కార్యదర్శి బి బాలస్వామి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరుశురాములు, వంగూరు మండల కార్యదర్శి వెంకటయ్య, పాలమూరు అధ్యయన వేదిక కల్వకుర్తి కన్వీనర్ చింతపల్లి అశోక్ గౌడ్ , బాధితులు అలివేల, చిట్టెమ్మ , వెంకటమ్మ, నిర్వాసితుల పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి సీమార్ల విజయ, గుండె అనసూయమ్మ, లాలమ్మా తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలే కీలకం

**- ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్**



**చారకొండ, మేజర్ న్యూస్ :** ఒక సీసీ కెమెరా వంద మందితో సమానం అని, నేరాలు నియంత్రించడం, ఛేదించడంలో అవి కీలకపాత్ర పోషిస్తాయని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ అన్నారు. మండల కేంద్రంలో ఎస్ఐ శంషోద్దిన్ అధ్వర్యంలో మండల కేంద్రంలో వ్యాపారులు, నాయకులు. గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారబోత్సవానికి మంగళవారం జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ ముఖ్య అతిధిగా హాజరై ఏర్పాటు చేసిన 32 కెమెరాలను ప్రారంభించారు. అంతకు ముందే ఎస్పీకి కల్వకుర్తి డివిజన్లోని ఇద్దరు సీఐలు, ఫ్లవర్ బోకేలతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా గ్రామస్తులు, నాయకులు ,యువకులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఎస్పీ మట్లాడుతూ సీసీల ఏర్పాటు అభినందనియం అని, మండలంలోని ప్రతి గ్రామంలో సీసీల కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. సీసీ కెమెరాలతో ఎక్కడ నేరాలకు తావు ఉండదని అన్నారు. ప్రమాదాలు, నేరాలు, దొంగతనాలు అరికట్టవచ్చు అని సూచించారు. అదేవిధంగా ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు. సైబర్ నేరాలు. యువత డ్రగ్స్ కు బానిస అవుతున్నారని వాటిపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు వాటి నిర్మూలనకు పోలీసులకు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో కల్వకుర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు, కల్వకుర్తి సీఐ నాగర్జున, వెల్దండ సిఐ బిష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఐలు శంషుద్దీన్, కురుమూర్తి మాధవ రెడ్డి, కృష్ణదేవా. నాయకులు మాజీ జడ్పిటిసి వెంకట్ గౌడ్. కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాల్ రాం గౌడ్, నాయకులు, యువకులు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ సభకు తరలిన ఆర్ఎంపి,పిఎంపి వైద్యులు



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ సభ బహిరంగ సభ,హైదరాబాద్ లో ఇంద్రపార్క్ వద్ద తెలంగాణ ఆర్.ఎం.పి,పి.ఎం.పి సంఘాల ఉమ్మడి ఐక్యవేదిక ఆధ్వర్యంలో సభ ఘనంగా జరిగింది.గ్రామీణ ప్రాంతాల్లో బస్తీలో సేవలు ప్రజల ఆరోగ్యం కాపాడడానికి ఎంతో దోహదపడుతున్నాయి.క్వాలిఫైడ్ డాక్టర్లు వెళ్లలేని మారుమూల పల్లెలకు సైతం వెళ్లి ఎద్దులు ప్రజలకు ఆరోగ్య సౌకర్యం అందజెస్తున్నారు.జి ఓ 429 ప్రకారం 1273/2009 గ్రామీణ వైద్యులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి గుర్తింపు ఇవ్వాలని డాక్టర్ గోవిందరెడ్డి,జన విజ్ఞాన వేదిక రమేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ముఖ్యఅతిథిగా కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ టిపిసిసి అధ్యక్షులు, కోదండరాం ఎమ్మెల్సీ,రమేష్ విజ్ఞాన దర్శిని,డాక్టర్ బ్రహ్మారెడ్డి జన విజ్ఞాన వేదిక జాతీయ నాయకులు,రాజాపూర్,బాలనగర్ మండల వైద్యులు పాల్గొన్నారు.అని మండల అధ్యక్షులు కాటేపాగ ఆనంద్ సూర్య ప్రతినిధికి తెలిపారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మరికల్, ధన్వాడ, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757